రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగుర వేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్య్ర పోరాట వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్‌


ఆలేరులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


భువనగిరి : పంద్రాగస్టు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి


యాదగిరిగుట్ట రూరల్: జెండాకు వందనం చేస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది



మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో..


ఆత్మకూరు(ఎం) : పోలీస్ స్టేషన్‌లో..


రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : జెండాకు వందనం చేస్తున్న అధికారులు


చౌటుప్పల్ రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


భువనగిరి : బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో..


అడ్డగూడూరు: పోలీస్ స్టేషన్‌లో..


భువనగిరి : మున్సిపాలిటీ కార్యాలయంపై జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్


భువనగిరి : జెడ్పీ కార్యాలయంలో..


బీబీనగర్: ఎంపీడీఓ కార్యాలయంలో..


రాజాపేట : జాతీయ జెండా ఎగురవేస్తున్న డీపీఓ సునంద


భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ కార్యాలయంలో...


చౌటుప్పల్ : మున్సిపాలిటీ వద్ద జెండా ఎగురవేస్తున్న చైర్మన్ రాజు


వలిగొండ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి


గుండాల : తహసీల్దార్ కార్యాలయంలో..


సంస్థాన్ నారాయణపురం : జెడ్పీ పాఠశాలలో ..

మోటకొండూర్ : తహసీల్దార్ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైన జెండా ఎగురవేస్తున్న ఈఓ భాస్కర్‌రావు


అడ్డగూడూరు : ఎంపీడీఓ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, నాయకులు


బొమ్మలరామారం: ఎంపీడీఓ కార్యాలయంలో ..


భువనగిరి : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న బీజేపీ నాయకులు


యాదగిరిగుట్ట: మున్సిపల్ కార్యాలయంలో..


చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయంలో ..


మోత్కూరు : పీఏసీఎస్ కార్యాలయంలో..


భువనగిరి రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1991–92బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా లక్ష్మీనారాయణ


నియామకపత్రం అందుకుంటున్న లక్ష్మీనారాయణ

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ భువనగిరి నియోజకవర్గ కార్యదర్శిగా పోచంపల్లికి చెందిన కొంక లక్ష్మీనారాయణను నియమిస్తూ ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జోగు అంజయ్య గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు అందజేత


మోత్కూరు : ప్లేట్లు పంపిణీ చేస్తున్న గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు

మోత్కూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, ఎడ్ల శ్రీను, దబ్బెటి శైలజ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కస్తూరి శంభయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమణి కస్తూరి పార్వతమ్మ గురువారం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కొంపెల్లి నాగరాజు తన కూతురు మోక్షిత జన్మదినాన్ని పురస్కరించుకుని భోజన ప్లేట్‌లు, గ్లాస్‌లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కట్టా రమేష్, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచ్చిన విద్యార్థులకు గురువారం పీఎస్‌ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. రాచూరి కౌశల్‌కు రూ. 8వేలు, ద్వితీయ స్థానంలో రాణించిన నిమ్మల చంద్రికకు రూ. 3500, ముగ్గు అనుషకు రూ. 3500ల చొప్పున పీఎస్‌ఆర్ ఫౌండేషన్ తరఫున బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పడమటి మమత నరేందర్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా పాఠశాలకు రూ. 1.50 లక్ష విలువ చేసే బీరువా, బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చేగూరి భారతమ్మ, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చేగూరి జంగయ్య, పీఎస్‌ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రాథమిక పాఠశాలకు 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బీరువాను బహూకరించారు. నీర్నెముల గ్రామానికి చెందిన దొంతరబోయిన నవీన్ సిమెంట్ బేంచీలను పంపిణీ చేశారు.

క్లుప్తంగా

శ్రీకృష్ణ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిట్ట నరేష్, గౌరవ అధ్యక్షుడిగా చుక్కల శంకర్, ఉపాధ్యక్షుడిగా నోముల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా సుక్కల శ్రీశైలం, కార్యదర్శిగా శెట్టి శ్రవణ్, కోశాధికారిగా నోముల శ్రీశైలం, సహాయ కోశాధికారిగా వల్లాల రాజు, ముఖ్య సలహాదారులుగా పబ్బాల రమేష్, కోట ఉపేందర్, కోఆర్డినేటర్‌గా గొట్టెటి యదగిరి, ఏశబోయిన శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా తోటకూరి వెంకటేశ్, లక్కీ డ్రా స్కీమ్ ఇన్‌చార్జ్‌గా శెట్టి వంశీ, వట్టిపల్లి రమేష్, మాటూరి రాజు, ఈవెంట్ ఆర్గనైజర్‌గా తాడం బన్ని, ఇళ్ల బాబి, ఏర్పుల రేవంత్‌లను ఎన్నుకున్నారు.

దళిత యూత్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో దళిత యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దళిత యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కందుకూరి వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా జంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా దాసరి మహేష్, కోశాధికారిగా బచ్చల కూరి సాగర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దళిత పెద్దలు గడ్డం లక్ష్మయ్య, జిట్ట సోమయ్య, కందుకూరి ప్రకాష్, కందుకూరి లక్ష్మయ్య, దాసరి తిరుమలేష్, మురళీ, జంగ సైదులు, యాకు, ఎలేందర్, కనకయ్య పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి బహూకరణ


క్రీడా సామగ్రి అందజేస్తున్న సాయికుమార్

రామన్నపేట: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్‌గౌడ్ గురువారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలకు క్రీడా సామగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో గోగు సత్తయ్య, జెల్ల శ్రీనివాస్, అంతటి మల్లేశం, కడారి పాపయ్య, మేడి క్రిష్ణ, కడారి శ్రీనివాస్, చింతల మల్లేశం పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాటిపాముల శేఖర్‌గౌడ్, రవీందర్, గంజి భాస్కర్, మిర్యాల నరేష్, సాగర్ల సైదులు, వెంకటేశం, కరెకంటి నరేష్, గంజి నర్సింహ, చక్రపాణి, భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మిర్యాల వెంకటేశం, సోమయ్య పాల్గొన్నారు.

గూడూరు సత్తిరెడ్డికి నివాళి


సత్తిరెడ్డి స్థూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం గ్రామానికి చెందిన గూడూరు సత్తి రెడ్డి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన స్థూపానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, ముత్యాలు, కృష్ణ, నర్సింహ, పాపయ్య, యాదిరెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

కంప్యూటర్ అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామంలోని పాల సెంటర్ కు అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి గురువారం కంప్యూటర్, ఫ్యాట్ మిషన్ , ప్రింటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో భిక్షపతి, శంకరయ్య, నరసింహ, విష్ణు చారి, సురేందర్, సత్తయ్య పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మీ వ్రతాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో లక్ష్మీ నారాయణస్వామి భజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సుప్రభాతం, స్వామివారి అష్టోత్తర శతనామావళి పూజ అనంతరం వరలక్ష్మి పూజ ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

శ్రీకాంతాచారి జయంతి


శ్రీకాంతాచారి విగ్రహం ఎదుట కేక్ కట్ చేస్తున్న నాయకులు

మోత్కూరు : తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతి వేడుకలను మండలంలోని పాడిచేడు గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి ఆయన తల్లిదండ్రులు శంకరమ్మవెంకటాచారి, మాజీ ఎంపీపీ వంగాల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ

ఆత్మకూరు(ఎం): రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్ఐ ఎస్. కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అవరణలో మాతృదేవో భవ – పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు కొడిత్యాల నరేందర్ గుప్తా, పి. పూర్ణచందర్‌రాజు, నరేష్, డాక్టర్ పోచం లక్ష్మణ్, ఏఎస్ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: మండల పరిధిలోని గాంధీనగర్‌తండాకు చెందిన లారీ డ్రైవర్ నేనావత్ నరేష్ గతేడాది అనారోగ్యంతో మృతి చెందాడు. నరేష్ కుటుంబ సభ్యులను గురువారం శ్రీ లక్ష్మీనరసింహ లారీ యూనియన్ నాయకులు పరామర్శించారు. యూనియన్ తరఫున రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చిలువేరు అంజయ్య, శ్రీశైలం, కిష్టయ్య, వెంకటేష్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

భువనగిరి క్రైం : మండల పరిధిలోని గచ్చుబావిలోని బెల్ట్ షాపులపై దాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. మండల పరిధిలోని గచ్చుబావిలోని ఓ ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆ ఇంటిపై దాడి చేసి 25 బీర్ బాటిళ్లు, 57 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్న సీజ్ చేశామన్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న రాముపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చిత్తాపురంలో..

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామంలోని ఓ కిరాణ దుకాణంపై గురువారం ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసకున్నారు. ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భీమగాని రంగయ్య కిరాణం దుకాణంలో అక్రమంగా మద్య నిల్వ చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి వివిధ రకాల బ్రాండ్లకు చెందిన సుమారు 18 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

కర్రె వీరయ్యకు సన్మానం


వీరయ్యను సన్మానిస్తున్న ఎంపీడీఓ

యాదగిరిగుట్ట రూరల్: ఇటీవల మండలంలోని మల్లాపురం గ్రామానికి వచ్చిన కేంద్ర బృందానికి ఐదు రోజుల పాటు వసతులు కల్పించిన కర్రె వీరయ్యను గురువారం ఎంపీడీఓ నవీన్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీమ్, తదితరులు పాల్గొన్నారు.